@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | ఆదివారం, 19 నవంబర్ 2023 | పేజీలు: 04



# కాంగ్రెస్‌లోకి వలసల పర్వం

- ఖండాంతరాలు దాటి ఖజానా కోసం కాదు..
- ప్రజల సేవ కోసం.. హనుమండ్ల ఝాన్సీ రెడ్డి

పెద్దవంగర (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 18

**మండలం కేంద్రంలోని** వడ్డే కొత్తపల్లి, బీమ్లా తండా, భద్రు తండాలకు చెందిన 200 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో ఝాన్సీ రెడ్డి సమక్షంలో, సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో చేరారు.చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఖండాంతరాలు దాటి వచ్చింది.. ఖజానా కోసం కాదు పాలకుర్తి ప్రజా సేవ కోసమే వచ్చానని ఎవరెన్ని చెప్పినా ఇక్కడే ఉంటాం మీ మధ్యలోనే ఉంటానన్నారు. బరీ లో లేకుండా చేయాల నుకున్నా రు.. కానీ భారీ మెజారిటీతో గెలవాపోతున్నామని జోస్యం చెప్పారు. మూడు సార్లు ఆయ నకు ఛాన్స్ ఇస్తే పాల కుర్తిని అభివృద్ధి చేయలేకపోయారు. ఒక్క సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని వెల్లడించారు. దయాకర్ రావు ముందు సమ్మక్క అమెరి కాకు పంపిద్దామని అనుకున్నాడు.. కానీ అక్కడి నుండి సారక్కను దింపి సమ్మక్క సారక్కలు ఒక్కటై తరమికొడతరని ఊహిం చలేదన్నారు. ప్రతి కార్యకర్త ఈ పన్నెండు రోజులు కష్టపడి కాంగ్రెస్ ను గెలిపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకు లు నిరంజన్ రెడ్డి, ముద్దసాని సురేష్, బనోత్ వెంకన్న నాయక్, కమలాకర్ నాయక్, చంద్ర శేఖర్, ముత్యాల పూర్ణ చందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యశస్వినిరెడ్డి ప్రచారం

# గెలుపు వైపు ప్రయాణం

## ప్రజలకు కొండంత అండ.. కాంగ్రెస్ జెండా..



పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్) -నవంబర్ 17:

**రాష్ట్ర రాజకీయాలు** భలే రంజుమీద ఉన్నాయి.సర్వేలతో చలి జ్వరం వస్తు న్నా.. మేకపోతు గాంభీర్యంతో ఆయా పార్టీల నేతలు చాపకింద నీరులా పాచి కలు వేస్తున్నాయి. కాగ అధికార బీఆర్ ఎస్ పార్టీ ఖచ్చితంగా గెలుస్తామనే ధీ మాతో ఉన్న స్థానాలలో పాలకుర్తి నియోజక వర్గం ఒకటి.ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు తెచ్చుకున్న ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఈ దఫా పాలకుర్తి లో గెలువటం అగ్నిపరీక్షగా మారనున్న ట్లు తెలుస్తోంది.తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీ అందరు అబ్బురపడేలా హామీలు కురిపించి, నిరాశ పరిచిందనే ఆరోపణ మూటకట్టు కుంది. మాటతప్పను, మడిమతిప్పను అని రెచ్చగొట్టే మిగతా 2లో..

# 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు

## అభివృద్ధి, సంక్షేమం చూసి ఆదరించండి

- మీ బిడ్డగా.. సేవకుడిగా ఆశీర్వదించి ఓటేసి గెలిపించండి
- గ్రామాలలో జోరుగా ఎన్నికల ప్రచారం
- యువ నేత గువ్వలతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అంటున్న ప్రజానీకం..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలరాజుకు ఘన స్వాగతాలు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ నవంబర్ 18:

**60 ఏళ్ల కాంగ్రెస్** పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేసి ఆగం చేశారని బీఆర్ ఎస్ పార్టీ తాజా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అన్నారు. శనివారం అచ్చంపేట మండల పరిధిలోని రెండవ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని దుబ్బతండ, ఐనోల్, శివారు తాండ, కిస్త్యాతండా, బాల్యతండా, కన్య తండా లలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,



పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్య ర్థి గువ్వల బాలరాజుకు మిగతా 2లో..



# బీజేపీతోనే రాష్ట్రం అభివృద్ధి

- నిధులు దుర్వినియోగం చేస్తున్న కేసీఆర్
- ఎన్నికల హామీల అమలులో విఫలం
- కేంద్ర హోమంత్రి అమిత్‌షా..

వివరాలు 03లో..


# బీజేపీలో కేసీఆర్ కోవర్టులు

## ఈటల రాజేందర్ లక్ష్యంగా.. రాములమ్మ ఫైర్

- బండి సంజయ్‌ను తొలగించడంతోనే బీజేపీ ఫినిష్..
- కేసీఆర్ అవినీతిపై బీజేపీ డొల్ల మాటలు
- అవినీతిపై చర్యలు తీసుకోవడంలో వెనక్కి తగ్గారు
- బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని రుజువైంది..
- అందుకే బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరా..
- మీడియాతో విజయశాంతి..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్18:

**బీజేపీలో కేసీఆర్** కోవర్టులు ఉన్నారని, బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోవడంతో ఇక బిజెపిలో ఇమడలేక కాంగ్రెస్‌లోకి వ చ్చానని విజయశాంతి అన్నారు. కేసీఆర్ అవినీతిపై అన్ని ఆధారాలు ఉన్నాయని ఆయనపై చర్యలు తీసుకుంటామని, అరెస్టు చేస్తామని చెప్పిన బిజెపి మిగతా 2లో..



# కాంగ్రెస్ వస్తే కష్టాలు, కన్నీళ్లు..

- ధరణి ఎత్తేస్తే మళ్లీ రైతులు గోస పడతారు
- టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

వివరాలు 03లో..



నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాదరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

# సీఎం పోస్ట్ వద్దు..

**- టూరిజం శాఖ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరతా**
**- కార్నర్ మీటింగ్‌లలో కేటీఆర్**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్18:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అధికార బీఆర్ఎస్ చురుగ్గా పాల్గొంటుంది. సీఎం కేసీఆర్ ప్రతిరోజూ నాలుగు నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు హాజరవుతుండగా, మంత్రులు హరీశ్, కేటీఆర్, కవితలు పలు నియోజకవర్గాలు, కార్నర్ మీటింగ్‌లలో మాట్లాడుతున్నారు. మంత్రి కేటీఆర్ తన తొమ్మిదిన్నరేళ్ల పాలనను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐటీ, పురపాలక శాఖ మంత్రిగా ఉన్న ఆయన మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తాను తీసుకునే శాఖ విషయమై కీలక కామెంట్స్ చేశారు. మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే టూరిజం శాఖ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరతానని కేటీఆర్ వెల్లడించారు. దీంతో సీఎం పదవి వద్దంటూ టూరిజం శాఖ కావాలని కేటీఆర్ చెప్పడం ఆశక్తి కరంగామారింది. సీఎం కేసీఆర్ కొడుకు అయి వుంది.. ఆయన బాటలో నడవాల్సిన కేటీఆర్ సీఎం పదవి కాకుండా.. టూరిజం శాఖ కావాలనడంపై సర్వత్రా ఆశక్తి కరంగా మారింది. ఆరు దశాబ్దాల్లో కాంగ్రెస్ సాధించలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం ఆరున్నరేళ్లలో సాధించిందన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి అపారమైన అవకాశాలున్నాయని, పెద్దఎత్తున రిజర్వాయర్ల నిర్మాణం తర్వాత మరింత మెరుగుపడిందన్నారు. తెలంగాణలో వైద్య, ఆధ్యాత్మిక, క్రీడలు, అటవీ పర్యాటక రంగాలకు మంచి అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ వారాంతపు విశ్రాంతి కేంద్రాలను అభివృద్ధి చేయాలి. పర్యావరణానికి హాని కలగకుండా గండిపేట, హిమాయత్‌సాగర్‌లలో కూడా పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి. మూతపడిన పరిశ్రమల సాంకేతిక-ఆర్థిక అంశాలను విశ్లేషించడానికి, బ్యాంకులతో మాట్లాడటానికి మరియు క్రెడిట్ సౌకర్యాలను పునర్నిర్మించడానికి ఒక ప్రత్యేక పారిశ్రామిక అభివృద్ధి విభాగం ఏర్పాటు చేయబడింది. కాంగ్రెస్ హయాంలో తీవ్ర కరెంటు కోతలు, నీటి కష్టాలు ఉండేవి. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని సమస్యలను అధిగమించి సర్వతోముఖాభివృద్ధి సాధించింది. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్, బాలీవుడ్ హీరో, బీజేపీ ఎంపీ సన్నీడియోల్ హైదరాబాద్ ఎంతగా అభివృద్ధి చెందిందో గుర్తించారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఫాక్స్‌కాన్ అధినేత యాంగ్‌లీ హైదరాబాద్‌ను చూసి భారత్‌లా కనిపించడం లేదన్నారు. భాగ్యనగరం సాధించిన ప్రగతికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## రుణమాఫీని మిత్తితో సహా కట్టిస్తాం

**- రైతులు ఎవరూ రంది పెట్టుకోవద్దు**
**- కామారెడ్డి ప్రచారంలో కెటిఆర్ హామీ**

నేటి పోకస్ న్యూస్, కామారెడ్డి-నవంబర్18:

మిగిలిన రుణమాఫీ మిత్తితో సహా కట్టించే బాధ్యత మాది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పరిధిలోని బీబీపేట్‌లో నిర్వహించిన రోడ్డు షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కరోనాతో రెండేండ్ల పాటు లక్ష కోట్లు నష్టం వచ్చింది. పిండి కొద్ది రొట్టెలాగా.. రుణమాఫీ రూ. 19 వేల కోట్లకు గానూ రూ. 14 వేల కోట్లు నిండింది. ఇంకా రూ. 5 వేల కోట్లు మిగిలింది. అది కూడా బరాబర్ ఇచ్చే బాధ్యత మాదే. దయచేసి ఎవరూ రందీ పెట్టుకోవద్దు. రూ. 2 వేల కోట్లు మిత్తి పైసలు కూడా బరాబర్ కట్టించే బాధ్యత మాది.. మీ మీద భారం వేయం. రుణమాఫీ మొత్తం చేస్తాం అనే మాట మనవి చేస్తున్నా అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటో పోతే వార్త. ఇది వాస్తవం. కాంగ్రెసోళ్లు గతంలో ఆరు గంటల కరెంట్ అన్నరు.. ఎన్నడూ మూడు గంటలు దాటి ఇవ్వలేదు వ్యవసాయానికి. అర్ధరాత్రి వచ్చే కరెంట్ కోసం బావుల కాడికి పోయి ఆగమైన బతుకులు ఎన్నో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. పాము కాట్లు, తేలు కాట్లు. అర్ధరాత్రి బావుల కాడికి పోతుంటే నక్సలైట్లు అని పోలీసుల్లు కాల్చి చంపిన రోజులను గుర్తుకు తెచ్చుకోండ్రి. కాంగ్రెస్ హయాంలో కేవలం కరెంట్ మాత్రమే కాదు.. ఎవుసం మాత్రమే నాశనం కాలేదు.. చెరువులో ఎండిపోయాయి. బోర్లలో నీళ్లు ఉండేవి కావు. మంచినీళ్ల కోసం కిలోమీటర్లు నడిచే పరిస్థితి. ఎండిపోయిన వరితో సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు. మద్దతు ధర దొరికేది కాదు.. కొనుగోలు కేంద్రాల్లేవు. ఇప్పుడు రోడ్లపై పుట్లకు పుట్లకు వడ్లు పండుతున్నాయి. ఇవాళ ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యపు రాశులు కనబడుతున్నాయి అని కేటీఆర్ తెలిపారు. అసైన్డ్ భూముల మీద కూడా మీకే హక్కులు కల్పిస్తాం. కావాలంటే అమ్ముకోవచ్చు, పిల్లలకు ఇచ్చుకోవచ్చు. బ్యాంకులో ఆ భూమి కాగితాలు పెట్టి లోన్లు కూడా తీసుకోవచ్చు. అసైన్డ్ భూములు ఉన్న దళితులు, గిరిజనులకు మేలు జరుగుతది. రైతు, ఎద్దు, ఎవుసం తెలవని ఇలాంటి సన్నాసులకు ఓట్లేసి ఆగం అవుదామా.? లేదా కేసీఆర్‌ను గెలిపించుకుని ఎవుసం బాగు చేసుకుని, మన బతుకులను బాగు చేసుకుందామా? అనేది ఆలోచించి ఓటేయండి. కేసీఆర్ గెలిస్తే ప్రతి గ్రామానికి నిధుల వరద వస్తది. ముఖ్యమంత్రే మీ ఎమ్మెల్యే అయిన తర్వాత నిధులకు కొరత ఉండదు. వడ్డించేటోడు మీ వ్యక్తి అయిన తర్వాత బంతిలో ఏక్కడ కూర్చున్నా మూలుగు బొక్క పడుతది. ఫాల్తు గాడు వచ్చి చెప్పే ఫాల్తు మాటలు నమ్ముతారా..? గల్లీతో సంబంధం లేనోడికి.. ఢిల్లీ మాట వినేటోడి తోటి పనులు అవుతాయా..? కేటీఆర్ ప్రశ్నించారు. లిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు వస్తరని చెప్తరు. అట్ల ఇవాళ కామారెడ్డికి కేసీఆరే స్వయంగా కదిలి వచ్చిండు. మరి కామారెడ్డికి కేసీఆర్ వస్తే మీకు ఏం దోఖా ఉంటదో ఆలోచించండి. అన్ని సౌలత్‌లు వస్తాయి. అన్ని పనులు జరుగుతాయి. నేను గెలుస్తా.. మావోళ్లు గెలిపిస్తరు అందులో మాకేం ఇబ్బంది లేదు కాని కేసీఆర్ వస్తే దశాబ్దాల దరిద్రం మొత్తం రెండేండ్లలో పీకుతది మా కామారెడ్డిది అని గోవర్ధన్ అన్నారు. మాకు గోదావరి నీళ్లు వస్తాయి. ప్రతి ఊరికి నిధులు వస్తాయి. ప్రతి మండలంలో కాలేజీలు వస్తాయి. అన్ని మంచిగా జరుగుతాయి. నేను సింగిల్ విండో చైర్మను నుంచి ఎమ్మెల్యేదాకా ఎదిగాను. కేసీఆర్ ఆశీర్వాదంతో కేబినెట్ ర్యాంకులో ప్రభుత్వ విప్‌గా ఉన్నా. సార్ దయ ఉంటే వేరే పదవికి కూడా వస్తది కానీ.. కామారెడ్డి బాగుపడాలని కేసీఆర్‌ను ఆహ్వానించానని తెలిపారు. మంచి మనసున్న ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు.

# యశస్వినిరెడ్డి ప్రచారం.
# గెలుపు వైపు ప్రయాణం..











(మొదటి పేజీ తరువాయి..)

ప్రసంగాలతో హామీలు కురిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాం హౌజ్‌లో పడుకుంటున్నాడనే అపవాదాన్ని మూటకట్టుకున్నాడు. మరో పక్కా కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారం బ్యారేజ్, మేడిగడ్డలో కుంగిన ఫిల్లర్స్,టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీ, ఫలితంగా 30 లక్షల నిరుదోగ్యుల జీవితాలతో చలగాటం ఆడుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని పెద్దపెత్తున నిరసన జ్వాలలు వెల్లువెత్తాయి.తెలంగాణ ప్రజలు ఆశించింది ఒకటి, పదేళ్లలో జరిగింది మరొకటి. మరోపక్కా పరోక్షంగా బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేననే ఆరోపణ ఉండనే ఉంది. దీంతో ప్రజలు ఆ రెండు పార్టీలను కాకుండ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నట్లు పలు సర్వేలు వెలువడుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీని, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఈ నిజయోజకవర్గంపై పడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మార్పును, కొత్త నాయకత్వాన్ని ఈ నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. దయాకర్‌రావుకు గట్టిపోటీ ఇవ్వాలనే తలంపుతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్ని విధాలుగా చర్చలు జరిపి, ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోడలు యశస్విని రెడ్డిని బరిలోకి దించింది. ఆమె ఎక్కడకు ప్రచారానికి వెళ్లిన ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తు సమస్యలను ఏకరువు పెట్టుకుంటున్నారు. తోబుట్టువులా, తమ ఆడపడుచులా పలరిస్తున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడ అమలు చేయలేదని బాహాటంగా చెప్పుతున్నారు.ప్రజలు చూపిస్తున్న ఆదరణను చూసి యశస్విని రెడ్డి రెట్టించిన ఉత్సహంతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ప్రజల అండా " కాంగ్రెస్ ఏజెండా" గా ముందుకు కదులుతున్నారు.

## అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు
# ఒరగబెట్టిందేం లేదు..





(మొదటి పేజీ తరువాయి..)

అశేష ప్రజాదరణ లభించింది. అడుగడుగునా గ్రామస్తులు పూల వర్షంతో స్వాగతిస్తూ, బ్యాండ్ ప్రజలతో తను స్వాగతం పలకడం జరిగింది. సందర్భంగా తాజా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న గడిచిన పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమమైన పాలనను అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామన్నారు. మరోసారి మీ ఓటుతో ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హొటల్ మహాశయులను కోరారు. అచ్చంపేట గడ్డపై హ్యాట్రిక్ విజయం సాధించే విధంగా నా బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, అచ్చంపేట ప్రజానీకం ఆలోచించడం కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ విజయంతో సీఎం కేసీఆర్కు కానుకగా అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అచ్చంపేట ప్రజల చిరకాల వాంఛ బీఆర్ఎస్ పార్టీ ద్వారానే నెరవేర పోతుందని ప్రజలకు సూచించారు. ఓటర్ మహాశయులు మీ అమూల్యమైన మీ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుని నన్ను గెలిపిస్తే అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చేసి చూపెడతాన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు.... కోసపోవద్దు అంటూ ప్రజలకు విన్నవించుకున్నారు. అచ్చంపేట నియోజకవర్గం అంత గులాబీ మాయం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, ఎంపీపీ శాంతాభాయి లోక్య నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ తులసి రామ్ నాయక్, సర్పంచులు కిషన్ నాయక్, చంద్రు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల బంజారా మహిళలు, పార్టీ యువ నాయకుడు, పెద్దలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# బీజేపీ సకలజనుల సౌభాగ్య నినాదం

- ఇదే పేరుతో మేనిఫెస్టో ప్రకటన
- పది అంశాలతో కార్యాచరణ విడుదల
- పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తామని హామీ
- ఆరు నెలలకోమారు ఉద్యోగాల కల్పన
- మహిళలు, నిరుద్యోగులు, రైతులకు మేలు చేకూరేలా పలు హామీలు
- పార్టీ కార్యాలయలంలో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా
- తెలంగాణలో జోరుగా ప్రచారం చేపట్టిన అమిత్ షా

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్18:

తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ' పేరుతో బీజేపీ మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. తెలంగాణ పర్యటనలో ఉన్న అమిత్ షా హైదరాబాద్‌లో శనివారం రాత్రి 'మన మోదీ గ్యారెంటీ.. బీజేపీ భరోసా ' పేరుతో కీలక అంశాలను మేనిఫెస్టోలో ప్రకటించారు. ప్రధానంగా 10 అంశాల కార్యాచరణతో దీన్ని రూపొందించారు. బీజేపీ అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, నిరుద్యోగులు, రైతులకు మేలు చేకూరేలా పలు హామీలను పొందు పరిచారు. బీసీని తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించారు. మహిళలకు 10 లక్షల ఉద్యోగాల కల్పన, కోటాతో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను 6 నెలల్లో భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మరో 10 రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ తమ మేనిఫెస్టో విడుదల చేసింది. హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో బీజేపీ మేనిఫెస్టో విడుదలైంది. ఈ సందర్భంగా తెలంగాణను ప్రగతిపథంలో నడిపేందుకు 10 అంశాల కార్యాచరణను బీజేపీ నేతలు ప్రకటించారు. ధరణి స్థానంలో మీ భూమి యాప్ అందుబాటులోకి తెస్తామని.. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ, రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై విచారణకు కమిషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో తెలిపారు.

మేనిఫెస్టోలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ధరణి స్థానంలో మీ భూమి యాప్, గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ ఏర్పాటు,ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు,బీఆర్ఎస్ పార్టీ అవినీతిపై విచారణకు కమిటీ,4 శాతం ముస్లింల రిజర్వేషన్ల రద్దు,ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాకు కమిటీ,ఎస్సీల వర్గీకరణకు సహకారం,అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు,ఎరువులు, విత్తనాల కొనుగోలుకు రూ.2,500 సాయం,వరికి రూ.3,100 మద్దతు ధర,ఆసక్తిగల రైతులకు ఉచితంగా దేశీయ ఆవుల పంపిణీ, నిజామాబాద్ లో టర్మరిక్ సిటీ అభివృద్ధి, డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు,నవజాత బాలికలకు ఫిక్స్‌డ్ డిపాజిట్,ఉజ్వల పథకం లబ్ధిదారులకు 4 ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి వాటిని ప్రకటించారు. కేంద్రం తరహాలోనే 6 నెలలకోసారి ఉద్యోగాల భర్తీ, గ్రూప్ - 1, 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహణ, ఇచా కోటా, అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు 6 నెలల్లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. వయో వృద్ధులకు ఉచితంగా కాశీ, అయోధ్య యాత్ర, జాతీయ స్థాయిలో మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర నిర్వహణ వంటివి కూడా చేర్చారు. సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం, బైరాన్పల్లి, పరకాల ఊచకోతను స్మరించుకుంటూ ఆగస్ట్ 27న 'రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం' నిర్వహణ చేస్తామన్నారు. ల్గ÷తులకు ఎరువుల సబ్సిడీతో (ఎకరాకు రూ.18 వేలు) పాటు రూ.2,500 ఇన్ పుట్ అసిస్టెన్స్, పీఎం ఫసల్ బీమా యోజన కింద రైతులకు ఉచిత పంట బీమా కూడా ప్రకటించారు.

# బీజెపిలో కేసీఆర్ కోవర్టులు

(మొదటి పేజీ తరువాయి..)

మాట తప్పిందని అన్నారు. అయితే ఈ కారణంతోనే తాను బీజేపీలో చేరానని కానీ ఇప్పుడు బీజేపీ , బీఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోవడంతో మళ్లీ కాంగ్రెస్‌లోకి రాలేక తప్పలేదన్నారు. రెండు రోజుల కిందటి వరకూ బీజేపీలో ఉన్న ఆమె ఆమె.. రాజీనామా చేసి మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరానని పాత మిత్రులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి కారణం బీజేపీ పెద్ద తప్పు చేయడమేన్నారు. ఉద్యమ నాయకురాలుగా , పార్లమెంట్ లో కొట్లాడిన తెలంగాణ నాయకురాలుగా ఉన్నానని.. రాష్ట్రమే ముఖ్యమని 25 సంవత్సరాలు పనిచేశానని గుర్తు చేశారు. కాంగ్రెస్ విడిచి బీజేపీ కి వెళ్ళడానికి కారణం.. కేసీఆర్ అవినీతిపరుడిని అరెస్టు చేసి చర్యలు తీసుకుంటామని ఉద్యమకారులకు బీజేపీ అధిష్టానం మాట ఇచ్చిందన్నారు. కేసీఆర్ పై చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తో బీజేపీ లో చేరామన్నారు. నెలలు ,సంవత్సరాలు గడిచిన కేసీఆర్ పై చర్యలు తీసుకోలేదనన్నారు. మోడీ , అమిత్ షా , నడ్డా ని అడుగుతున్నానని ఆధారాలన్నీ ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని విజయశాంతి ప్రశ్నించారు. తెలంగాణకి ఎప్పుడు వచ్చినా కేసీఆర్ అవినీతిపరుడు ,కుటుంబ పాలన అని విమర్శిస్తారన్నారు. కేసీఆర్ అవినీతి పై ఆధారాలతో సహా వారి దగ్గర ఉన్నాయని.. ఏటీఎం , కుటుంబ పాలన ,దొంగ అని వచ్చి చెప్తారని కానీ ఎందుకు చర్యలు తీసుకోరని విజయశాంతి ప్రశ్నించారు. ప్రధాని మోదీకి పూర్తి మెజారిటీ ఉండికూడా కేసీఆర్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అందుకే బీజేపీ ,బీఆరెస్ ఒకటేన్నారు. తెర ముందు ఒకలా..తెర వెనుకాల ఒకలా మాట్లాడు తున్నారని విమర్శించారు. ప్రజలు ,బీజేపీ కార్యకర్తలు , ఉద్యమకారులు పిచ్చోళ్ళు అయ్యారన్నారు. చివరి నిముషం వరకు యాక్షన్ తీసుకుంటారని చూశా కానీ.. ఏ చర్యలు తీసుకునే పరిస్థితి లేకపోవడంతో పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరానన్నారు. బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఆయనను ఎందుకు తీసేస్తున్నారని చెప్పాను.. ఎన్నికలకు 4 నెలల ముందు అధ్యక్షుడు మారిస్తే బీజేపీ డిజస్టర్ అవుతుందని చెప్పా... అయినా మార్చారన్నారు. బీజేపీలో ఒక నాయకుడిని మొక్క నాటినట్టు నాటారు.. ఆ నాయకుడే అధ్యక్షుడిని మార్చాలని పదే పదే చెప్పారు. చివరికి మార్చారన్నారు. సీఎం కేసీఆర్ నాటిన ఒక మొక్క బీజేపీ పార్టీని నాశనం చేసిందని విజయశాంతిసంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి ఈటల రాజేందర్‌ని ఉద్దేశించి రాములమ్మ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈటలపై కేసీఆర్ పెట్టిన కేసులు ఏమయ్యాయి?.. బీజేపీ దానికదే నాశనం అయిందని విజయశాంతి అన్నారు. శనివారం నాడు ఆమె గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్‌ని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చడంతోనే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. బండి సంజయ్‌ని సడెన్‌గా తీసేశారు. బండి సంజయ్‌ని తీసేయవద్దని చెప్పాను.సంజయ్‌ని తీసివేయడం లేదని మాకు చెప్పి సడన్‌గా అధ్యక్ష పదవీ నుంచి తప్పించారు. బీజేపీ తప్పు చేసింది కాబట్టే కాంగ్రెస్ పార్టీలో చేరాను. తెలంగాణ కోసం నా జీవితాన్ని త్యాగం చేశానని వివరించారు. ఉద్యమకారులకు బీజేపీ మాట ఇచ్చింది. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ నమ్మకాన్ని ఇచ్చింది కాబట్టే ఆ పార్టీలోకి వెళ్లాను. బీజేపీలోకి వెళ్లి నెలలు, సంవత్సరాలు గడిచినా కేసీఆర్‌పై చర్యలు తీసుకోలేదు. కేసీఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదని మోదీనే అడుగుతున్నా. ఆధారాలు ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. మోదీ, షా, నడ్డా తెలంగాణకి వచ్చినప్పుడల్లా కేసీఆర్‌పై ఆరోపణలు చేశారు. కానీ చర్యలు తీసుకోలేదు.మోదీకి మెజారిటీ ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని విజయశాంతి ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి నాపై మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకి మంచి బుద్ధి రావాలని కోరుకుంటున్నాను. నన్ను విమర్శించే వాళ్లు నోరు అదుపులో పెట్టుకోవాలి. కేసీఆర్ నన్ను సస్పెండ్ చేశారు. నేనే రాజీనామా చేశానని ప్రచారం చేశారు. కేసీఆర్‌ని గద్దె దింపడం కోసం ఎంత దూరమైనా వెళ్తా. ఆనాటి కాంగ్రెస్ నాయకుల్లో కొంతమందిని కేసీఆర్ కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉంది. మా పార్టీ వాళ్లని కలుసుకోవడం ఆనందంగా ఉందని విజయశాంతి అన్నారు.

బీజేపీ చేజేతులా వారి పార్టీ వారే నాశనం చేసుకున్నారని విజయశాంతి తేల్చి చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ఉందన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిన ఎందుకు చర్యలు తీసుకోలేదు.. ఒప్పందం ప్రకారమే చేశారా అని ప్రశ్నించారు. నన్ను తిట్టే హక్కు ..బీజేపీ , బీఆరెస్ లకి ఎక్కడిదన్నారు. తాను డబ్బు కోసం , పదవుల కోసం పార్టీలు మారే వ్యక్తిని కాదన్నారు. ఇప్పటి బీజేపీలో ఎలాంటి విలువలు లేవన్నారు. ఇకపోతే బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతికి పార్టీలో కీలక పదవి దక్కింది. ప్రచార కమిటీ, ఎ÷-లానింగ్ కమిటీలలోకి రాములమ్మని పార్టీ తీసుకుంది. ప్రచార కమిటీ చీఫ్ కోఆర్డినేటర్, ప్లానింగ్ కమిటీ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించింది. మహేశ్వరం టికెట్ ఆశించిన పారిజాతకు కూడా కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు. మొత్తం 15 మంది కన్వీనర్లను ప్రకటించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కి కాంగ్రెస్ పార్టీయే ప్రత్యామ్నాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఫాంహౌస్‌కే పరిమితం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరినట్లు ఆమె పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వస్తే కష్టాలు, కన్నీళ్లే

◆ ధరణి ఎత్తేస్తే మళ్లీ రైతులు గోస : మంత్రి కేటీఆర్

(నేటి ఫోకస్ న్యూస్-కామారెడ్డి,నవంబర్18)

కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేసి, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తెలిపారు. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు తమకు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గం పెద్దమల్లారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ధరణి పోర్టల్‌ను ఎత్తేసి పట్వారీ వ్యవస్థ తీసుకు రావాలని కాంగ్రెసోళ్లు అంటున్నారు. పట్వారీలను తీసుకొచ్చి మళ్లీ మన జీవితాలను ఆగం చేస్తారట..? రైతులను చావగొట్టి దళారుల రాజ్యం తెస్తామని అంటున్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్‌కు ఓటేయండి. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు మాకు ఓటేయండి. ధరణిలో కూడా ఇబ్బందులు ఉండొచ్చు. ఏమన్నా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే మంచిగా చేసు కుందాం. ఎలుకలు ఉన్నాయని చెప్పి ఇల్లును కాలబెట్టుకోం కదా.. ? ధరణి కూడా 90 శాతం మంచిగా ఉన్నది. ఆ పది శాతం కూడా సరి చేసుకుందాం. పాత పట్వారీ వ్యవస్థ వద్దు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నటికైనా మనోడు మనోడు అయితడు.. మందోడు మందోడు అయితడు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ రాహు ల్, మోదీకి ఉంటదా..? మరి మనోడిని గెలిపించు కుందా మా..? లేకపోతే ఢిల్లీ వాళ్లను నెత్తి మీద పెట్టుకుందామా..? ఆలోచిం చండి. కామారెడ్డికి వస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించండి. ఈ ప్రాం తం రూపురేఖలు మారిపోతాయి. కేసీఆర్ వచ్చిండు అంటే బ్రహ్మాం డమైన అభివృద్ధి ప్రతి గ్రామంలో జరుగుతుంది. మీ పొలాలకు కాళేశ్వరం నీళ్లు వస్తాయి. ఇప్పటికే కాళేశ్వరం జలాలు మంచిప్ప దాకా వచ్చాయి. రాబోయే ఏడాదిలో మీదాకా తీసుకొచ్చే బాధ్యత నాది. మీ అందరి ఆశీర్వాదం కేసీఆర్‌కు ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. పెద్దమల్లారెడ్డికి వస్తుంటే వడ్లు కుప్పలు కుప్పలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో ఇట్ల వడ్ల రాశులు కనిపించాయా..? గతంలో కరెంట్ కష్టాలు ఉండే. అన్ని మంచిగా చేసుకుంటుంటే ఇవాళ కాంగ్రె సోళ్లకు మనసున పడుతలేదు. మళ్లా ఆగం చేసేందుకు యత్ని స్తున్నారు. ఈ రెండు టర్మ్‌ల్లో మంచి పనులు చేసుకున్నాం. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులను పట్టించుకోలేదు. గతంలో పెన్షన్లు ఇవ్వకపోతే కాంగ్రెసోడిని అడిగినోడు లేడు. చేసింది లేదు. ఇవాళ ఇచ్చేతోని తిడుతున్నారు. నడిచే ఎద్దునే పొడుస్తం కానీ దున్నపోతును పొడ వం కదా అంటున్నారు. మీకు కూడా వస్తాయి పెన్షన్లు, తెల్ల కార్డులు వస్తాయి. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్. కలిసోచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు వస్తడట. అట్ల కేసీఆరే మీ దగ్గరికి వచ్చిండు కామారెడ్డికి. అన్నీ మీకు సౌలత్‌లు అవుతాయి. కాని పనేమీ ఉండదు. కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దు అని కేటీఆర్ సూచించారు.




## నేను భాగానే ఉన్నా : కల్వకుంట్ల కవిత..

(నేటి ఫోకస్ న్యూస్-జగిత్యాల,నవంబర్18)

జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం ఇటిక్యాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వల్ప అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. దీంతో ఆమె ఎన్నికల ప్రచార వాహనాన్ని దిగి స్థాని కంగా ఉన్న ఓ కార్యకర్త ఇంట్లో విశ్రాంతి తీసుకున్నారు. కాసేపటి తర్వాత కవిత తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్ర సంగించారు. నేను ఆరోగ్యంగానే ఉన్నా ను. చిన్నారితో కాసేపు ముచ్చ టించిన తర్వాత మరింత ఉత్సాహం వచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నాను అని పేర్కొన్నారు. చిన్నారితో ముచ్చ టిస్తున్న వీడియోను ఆమె పోస్ట్ చేశారు.



డిహై డ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థ తకు గురై కాసేపు విశ్రాంతి తీసుకున్న కల్వకుంట్ల కవిత ప్రచారాన్ని యధా విధిగా కొనసాగించారు. ఇటిక్యాలలో నిర్వహించిన రోడ్డు షోలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కు మద్దతుగా కవిత ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత మాట్లా డుతున్న సమయంలో కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో తన భద్రతా సిబ్బం దిని అప్రమత్తం చేసి, కిందకు దిగారు కవిత.

## ప్రతి ఓటు విలువ ఎంతో గొప్పది..



◆ పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్18)

ప్రతి ఓటు విలువైనదే.. పౌరులం దరూ తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు నిచ్చారు. ఓటు హక్కు వినియో గంపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశా రు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియో గించుకోవాలి. పట్టణ ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ పోలింగ్ నమోదు అవుతుందని విమర్శలు ఉన్నాయి. ఈ సారి ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలి. ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరు లందరి బాధ్యత. మీరు ఓటు వేయండి.. ఇతరులు కూడా ఓటే సేందుకు ప్రోత్సహించండి. బీఆ ర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్న ప్రజ లందరికీ ధన్యవాదాలు. సీఎం కేసీ ఆర్ పాలనలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది. గడిచిన తొమ్మి దేండ్లలో తెలంగాణ ఉన్నత శిఖరా లకు చేరింది. భవిష్యత్‌లో అభివృద్ధి కొనసాగేందుకు బీఆర్ఎస్‌కు మద్ద తు ఇవ్వాలి అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇన్వెర్టర్లు, జనరేటర్లకు పని

◆ "ఎన్నికల అనగానే మూడు రోజుల పండగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు : మంత్రి హరీశ్‌రావు

(నేటి ఫోకస్ న్యూస్-నిజామాబాద్, నవంబర్18)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు మళ్లీ వస్తా యని.. ఇన్వెర్టర్లు, జనరేటర్లు పెట్టుకోవాల్సి వస్తుందని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. శనివారం నాడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంజీవయ్య కాలనీలో మంత్రి హరీశ్‌రావు రోడ్ షో నిర్వ హించారు. ఈ సందర్భంగా హరీశ్ మీడియాతో మాట్లా డుతూ..' 'ఎన్నికల అనగానే మూడు రోజుల పండగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు. తెలంగాణ రాక ముందు మన పరిస్థితి ఎలా ఉండేది గులాబీ జెండా వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా మారిందనేది గ్రహించాలి. ఓటు అనేది తలరాతలు మార్చేది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత చాలా మంచి కార్యక్రమాలు జరిగాయి. 200 ఉన్న పిం ఛన్లు వేయి చేశాడు.. ఫ్రీగా ఉన్న పెన్షన్ 2000 పెన్షన్ చేశాడు. రెండువేల పెన్షన్ 5000 చేస్తా అంటున్నాడు. కేసీఆర్ వచ్చిన తర్వాత మంచినీళ్ల కష్టాలు తీరాయి. ప్రభుత్వ ఆస్పత్రిని కేసీఆర్ వచ్చిన తర్వాత అభివృద్ధి చేశారు. కేసీఆర్ కిట్ ఇచ్చి తల్లి బిడ్డను ఇంటికాడ దించారు. నిజామాబాద్‌లో మోకాలు చిప్ప ఆపరేషన్లు చేశారు. కరోనా వచ్చిన తర్వాత అందరినీ కడుపులో పెట్టి కాపాడుకున్నాం. కరోనా ఉన్నప్పుడు గణేష్ బిగాలా కాకుండా ఇంకా ఎవరు కనబడ్డారు. ఆస్పత్రిని బాగు చేయడానికి నాతో కొట్లాడి బాగు చేశాడు. నీ కష్టం వచ్చినప్పుడు ఎవరు నీ తరఫున నిలబడ్డాడు అనేది ఆలోచించాలి. దొడ్డు బియ్యం కాకుండా.. ఇప్పటినుంచి సన్నబియ్యమే ఇస్తున్నామన్నారు. మహిళల కోసం కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్లు వచ్చాయి. ప్రస్తుతం సౌభాగ్య లక్ష్మి పథకం తెచ్చాడు. ఒక్క మంచి పని అన్న బీసేపీ నేతలు చేశారా. ముస్లింలు హిందువుల పంచాయతీ తప్ప ఒక్క మంచి పని అన్న చేశారా. పేదల కోసం బీజేపీ చేసిన మంచి పని ఒక్కటైనా ఉన్నదా..? 400 ఉన్న సిలిండర్‌ని 1500 చేశారు. మన ప్రభుత్వం రాగానే 400కు గ్యాస్ సిలిండర్‌ని ఇస్తాం. కోటి కుటుంబాలకు బీమాను ప్రవేశపెట్టబోతున్నాం. పిల్లలను చదువుకోడానికి మైనార్టీ, ఎస్సీ , ఎస్టీ, బీసీ కళాశాలలను పెట్టాం. డిగ్రీ కళాశాలను ప్రవేశపెట్టబోతున్నాం. నిజామాబాద్ నగరం నాటికి నేటికి ఎంత మారింది. ట్యాంక్ బండ్లను బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నుల పండుగగా చేసింది. కాంగ్రెస్ ఉన్నప్పుడు అన్ని ఇన్వర్టర్‌లో ఉండేవి. బెంగుళూరు పట్టణాల్లో కరెంటు లేదు.. రాహుల్, ప్రియాంక గాంధీ నమ్మి ఓట్లు వేస్తే కర్ణాటక నడిరోడ్డు మీదకు వచ్చింది. కర్నాటక రాష్ట్రం ఆగమాగం అయిపోయింది. కేసీఆర్ అంటే ఒక నమ్మకం ఒక విశ్వాసం. నిజామాబాద్ జిల్లా కేసీఆర్‌కు అండగా నిలబడిన జిల్లా. కాంగ్రెస్ నేతలు తెలంగాణ మేమే ఇచ్చినమని ఇప్పుడు మాట్లాడుతున్నారు. 2001లో ఇచ్చి ఉంటే పిల్లలు బతికే వాళ్లు కదా. బ్రిటిష్ వాళ్లు భారతదేశానికి స్వాతంత్రం ఇచ్చారా పోరాడి తెచ్చుకున్నాం. ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం. కేసీఆర్ ఆశీర్వదిస్తే ఇంకా ముందుకు పోతాం. కేసీఆర్‌కు ఓటు వేస్తే బాగుపడతాం. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బాధపడతాం. కాంగ్రెస్ పార్టీ కాకమ్మ కథలు చెబుతుంది. వాటిని నమ్మితే తెలంగాణ కథ కంచికైతది. కేసీఆర్ వచ్చిన తర్వాత కరువు, కర్ఫ్యూ లేదు. తెలంగాణలో బీజేపీ గవర్న మెంట్ వస్తదా..? తెలంగాణకు మూడోసారిగా ముఖ్య మంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారు. షబ్బీర్ అలీ కామారెడ్డిలో ఓడిపోయి గెలిచేటట్టు లేనని నిజామాబాద్ వచ్చాడు. అక్కడ చెల్లని రూపాయి.. ఇక్కడ చెల్లుతుందా..?మా ఎమ్మెల్యే కామారెడ్డిలో ఉంటాడని చెప్పుకుందామా..? వచ్చినప్పుడు గణేష్ గుప్తా ఎమ్మెల్యే అయితా అని రాలేదు తెలంగాణ కోసం వచ్చాడు. పదవుల కోసం రాలేదు. గణేష్ గుప్తా హ్యాట్రిక్ ఎమ్మెల్యే కాబోతున్నాడు.. మంచి భవిష్యత్తు ఉంటది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి మంచి జరుగుతుంది" అని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.



## నిధులను దుర్వినియోగం చేస్తున్న సిఎం కెసిఆర్..

◆ బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

◆ ఎన్నికల హామీలు అమలు చేయడంలో కెసిఆర్ విఫలం : అమిత్‌షా

(నేటి ఫోకస్ న్యూస్-గద్వాల:నవంబర్18)

జోగులాంబ శక్తి పీఠం కోసం మోదీ సర్కార్ 70 కోట్లు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ఆ నిధులను ఖర్చు చేయలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. శనివారం అమిత్ షా గద్వా లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.."కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు. గుర్రం గడ్డ వంతెన, గట్టులిఫ్ట్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం కేసీఆర్ కేంద్రం దృష్టికి తీసుకు రాలేదు. బీజేపీ తెలంగాణలో అధికా రంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తాం. 52 శాతం బీసీ ఓటర్లు 130 కులాలున్న బీసీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం. బీసీలకు బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం 3,300 కేటాయిస్తే.. కేసీఆర్ 77 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. టీఎస్పీఎస్సీ పరీక్షల రద్దు, పేపర్ లీక్‌లతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపో యారు. ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కార ణం. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. తెలంగాణ విమోచన దినో త్సవం జరుపుతాం. ముస్లిం మతపర రిజ ర్వేషన్లు రద్దు చేస్తాం. దేశంలో, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది. 2జీ కేసీఆర్ - కేటీఆర్, 3జీ ఓవైసీ మూడు తరాలు, 4జీ గాంధీ 4 తరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఎలా యి. తెలంగాణలో బీఆర్ఎస్‌కు విముక్తి కల్పిం చండి. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి మయంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని 70ఏళ్లు నాన్చింది. జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ జర గనుంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలందరికీ అయోధ్య దర్శనం ఉచితంగా కల్పిస్తాం" అని అమిత్ షా స్పష్టం చేశారు.



## హైదరాబాద్ నుంచి మరో నాలుగు నగరాలకు విమాన సర్వీసులు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 18)

హైదరాబాద్ నుంచి మరో నాలుగు నగరాలకు విమాన స ర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సహకారంతో దేశీయ విమాన యాన సేవలను విస్తరించినట్లు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు తెలిపారు. వీటిలో మూడు నగరాలకు శుక్రవారం నుంచి (17వ తేదీ) సర్వీసులు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ నుంచి అమృత్‌సర్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం రోజూ ఉదయం 07:30కి హైదరాబాద్ నుంచి బయల్దేరి 10.15కి అమృత్‌సర్‌కు చేరుకుంటుంది. ఇక లక్నో హైదరాబాద్ మధ్య వారానికి ఆరు సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమాన్ హైదరా బాద్ నుంచి మధ్యాహ్నం 2.30కి బయల్దేరి సాయంత్రం 4.35కి లక్నోకు చేరుకుంటుంది. అలాగే ఎ యిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతీరోజు సాయంత్రం 7.45 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి రా త్రి 9.30 గంటలకు కొచ్చిన్‌కు చేరుకుంటుంది. వంబర్ 28 నుంచి హైదరాబాద్- గ్వాలియర్ మధ్య వా రానికి మూడు సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విమానం హైదరాబా ద్ నుంచి మధ్యా హ్నం 2.30కి బయల్దేరి సాయంత్రం 4.20కి గ్వాలియర్ చేరుకుంటుంది.

## ఐదేళ్లలో 6,525 ఫైర్ యాక్సిడెంట్లు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నంబర్ 18)

హైదరాబాద్ నగరంలో అగ్ని ప్రమాదాలు టెన్షన్ పెట్టిస్తున్నా యి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని అపార్ట్మెంట్లు, గోదాముల్లో అమాయకులు ప్రాణాలు కోల్పో తున్నారు. అగ్నిమాపక విభాగం అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రమా దాలకు అడ్డుకట్టపడడం లేదు. ఐదేండ్ల వ్యవధిలో హైదరాబాద్ సిటీలో 6,525 అగ్ని ప్రమాదాలు జ రిగాయి. ఇందులో 46 మంది ప్రాణాలు కోల్పోయారు. రూ.120.83కోట్లకు పైగా ఆస్తినష్టం జరి గింది. తాజాగా నాంపల్లిలో జరిగిన ప్రమాదంతో ఈ ఏడాది ఘటనల్లో మృతుల సంఖ్య 15కు చేరింది. గ తేడాది 1,377 జరగ్గా 20 మంది మృతి చెందారు. రూ. 50.41కోట్లు ఆస్తినష్టం జరిగింది. ఆర్టీఐతో బట్టబయలు..నాంపల్లి బజార్‌ఘాట్‌లో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం 9మంది మృతి చెందినది తెలిసిందే. సిటీలో వరుస అగ్నిప్ర మాదాలపై సోషల్ యా క్టివిస్ట్ కరీం అన్సారీ వివరాలు సేకరించాడు. వాటిని రాష్ట్ర ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. 2019 నుంచి ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు జరిగిన అగ్నిప్ర మాదాల్లో ప్రాణ, ఆస్తినష్టం జరిగినట్లు తెలిపింది. అక్టోబర్ 31 నాటికి సిటీలో 1091 అగ్నిప్ర మాదాలు జరిగితే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. రూ.23.55కోట్ల ఆస్తి నష్టం సంభవిం చినట్లు వెల్లడించింది.

## మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్18)

మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో టీపీసీసీ కార్యదర్శి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి కేటీఆర్ అమరేందర్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌ను వీడి సొంత గూటికి రావడం సంతోషంగా ఉందని అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018, 2023 ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తామని చెప్పడంతోనే కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు నిన్న మీడియాలో సమావేశంలో అమరేందర్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందని, తనకు కాకుండా ఇతరులకు టికెట్ కేటాయించి అవమాన పర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అందరం కలిసి గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తనను నమ్ముకొని వెంట వచ్చిన నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో తప్పక న్యాయం జరుగుతుందన్నారు.



## అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ : తుమ్మల

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం, నవంబర్18)

జల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం పెనుబల్లి మండలం కుప్పెనకుంట్లలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని మాట్లాడుతూ.."చారిత్రక ఘట్టం సత్తుపల్లితో మొదలవుతుంది. సొంతంగా ఖర్చు పెట్టి అభ్యర్థులను గెలిపించే ఓటర్లు ఉన్న ఏకైక నియోజకవర్గం సత్తుపల్లి మాత్రమే. నేను, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు కాదు ఒక్కటే. అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ జరుగుతుంది. ప్రజల కోసం చిత్తశుద్ధితో యజ్ఞంలా రాజకీయం చేశా. సీతారామ ఇస్తానంటేనే బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరాను. నా చిన్నప్పుడే దివంగత నేత నందమూరి తారక రామారావు నాకు మంత్రి పదవి ఇచ్చారు. నాకు మంత్రి పదవి అవసరం లేదు.. మంత్రి పదవి కోసం నేను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. ముఖ్య మంత్రులు ఉన్న నియోజకవర్గాలతో పోలిస్తే సత్తుపల్లి నెంబర్ వన్. 80, 90 ఏళ్లలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసేందుకు వస్తున్నారు. సత్తుపల్లి అభ్యర్థి మట్టా రాగమయిని గెలిపిస్తే మేం గెలిచినంత సంతోష పడతాం. ప్రజల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదు. పది రోజులు మీరు కష్టపడాలి.. ఆ తర్వాత మేం కష్టపడతాం. ప్రజా అభిమానంతో 40 ఏళ్లుగా ప్రజల ముందు ఉంటున్నాను. డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఏర్పడుతుంది. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తాం" అని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఆకట్టుకుంటున్న మంత్రి కేటీఆర్ ఫొటోలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్18)

తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎన్నికల వేళ బిజీబిజీగా గడుపుతున్నారు. వీలైనంతగా జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, టీవీ ఇంటర్వ్యూలతో తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇందులో భాగంగానే గత వారం నగరంలోని ప్రముఖ నీలోఫర్ కేఫ్‌లో సందడి చేసిన కేటీఆర్.. గతరాత్రి షాదాబ్ హోటల్‌కి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు. శుక్రవారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో రోడ్ షోలు ముగిసిన అనంతరం మంత్రి కేటీఆర్.. నేరుగా చార్మినార్ సమీపంలోని ఫేమస్ షాదాబ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. మంత్రిని చూసిన అక్కడున్న వారు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా బిర్యానీ ఆర్డర్ చేసిన మంత్రి కేటీఆర్.. సామాన్య ప్రజలతో కలిసి కూర్చొని తిన్నారు. అక్కడున్న వారితో కాసేపు సరదాగా ముచ్చటించారు. అనంతరం అక్కడి నుంచి మొజంజాహీ మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ ఫేమస్ ఐస్ క్రీమ్ షాపులో ఐస్‌క్రీమ్ రుచి చూశారు. కేటీఆర్ రాకతో ఆ రెండు ప్రాంతాలు సందడిగా మారిపోయాయి. మంత్రిని చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు, కరచాలనం చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు. ఈ ఆకస్మిక పర్యటనలో ప్రభుత్వ పనితీరు గురించి ప్రజలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలను కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.

# నా జీవితానికి అర్థం మీరు - నయనాతార



లేడీ సూపర్ స్టార్ నయనతార నేడు తన 39వ పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా నయన్‌కు తోటి తారలు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా భర్త విఘ్నేష్ శివన్ కూడా నయన్‌కి స్పెషల్‌గా విషెస్ తెలిపారు. తనపై ఉన్న ప్రేమను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేశారు. 'హ్యాపీ బర్త్‌డే నయనతార. లవ్ యూ మై ఉయిర్, ఉలగం. నా జీవితం యొక్క అందం, అర్థం మీరు.. మీ సంతోషమే' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో వీడియో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. సుమారు ఏడేళ్లపాటు ప్రేమలో ఉన్న నయనతార, విఘ్నేశ్ శివన్ పెద్దల అంగీకారంతో గతేడాది జూన్ 9వ తేదీన వివాహబంధంతో ఒక్కటయ్యారు. మహాబలిపురంలోని ఓ రిసార్ట్‌లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు. పిల్లలకు ఉయిర్ రుద్రోనిల్ ఎన్ శివన్, ఉలగ్ దీవిక్ ఎన్ శివన్ అని నామకరణం కూడా చేశారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటీమణుల్లో టాప్ ప్లేస్‌లో ఉంటుంది నయనతార . గ్లామరస్ పాత్రలు చేస్తూ.. మరోవైపు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటిస్తూ లేడీ సూపర్ స్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంది. తాజాగా 'జవాన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఇక నేడు నయన తార పుట్టినరోజు. 1984 నవంబర్ 18న ముంబైలో పుట్టిన ఈ ముద్దుగుమ్మ.. నేటితో 38 ఏళ్లు పూర్తిచేసుకుని 39లోకి అడుగుపెట్టింది. కాగా.. నయన్ బర్త్‌డే సందర్భంగా పలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో విషెస్ తెలియజేస్తున్నారు. ఇదిలా ఉంటే.. నయన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'టెస్ట్'. ఆర్.మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అయితే బర్త్‌డే కానుకగా ఈ సినిమా నుంచి నయన్ కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నయనతార ట్రేడిషనల్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఇక వై నాట్ స్టూడియోస్ పతాకంపై చక్రవర్తి రామచంద్రన్, శశికాంత్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ముగ్గురి జీవితాలు క్రికెట్‌తో ఎలా ముడిపడ్డాయానేది ఈ సినిమా స్టోరీ అని మేకర్స్ వెల్లడించారు.

# సొంతంగా యూట్యూబ్ ప్రారంభించిన నాగచైతన్య



ఈ ఏడాది కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన టాలీవుడ్ యాక్టర్ నాగ చైతన్య ప్రస్తుతం చందూమొండేటి దర్శకత్వంలో 23 సినిమాతో బిజీగా ఉన్నాడు. చైతూ ఓ వైపు ప్రొఫెషనల్‌గా బిజీగా ఉంటూనే.. మరోవైపు సొంతంగా యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించాడు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు తమకు సంబంధించిన విశేషాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంటున్న విషయం తెలిసిందే. ఎక్స్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌తోపాటు యూట్యూబ్ ద్వారాను ప్రేక్షకులకు చేరువలో ఉంటున్నారు. వారికి సంబంధించిన చిత్ర ప్రమోషన్స్‌ను కూడా ఈ వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి చైతూ వచ్చి చేరాడు. 'అక్కినేని నాగచైతన్య' పేరుతో ఛానల్‌ను రూపొందించి ఆయన.. అందులో శుక్రవారం ఓ వీడియో పోస్ట్ చేశాడు. యూట్యూబ్ ప్రపంచంలోకి అడుగు పెట్టానంటూ వెల్లడించాడు. ఈ సందర్భంగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర జవాబులు ఇచ్చాడు. ఇందులో భాగంగా ఓ నెటిజన్ 'జుట్టు, గడ్డం పెంచడానికి కారణం తెలుసుకోవచ్చా..?' అని ప్రశ్నించాడు. దీనికి చైతూ బదులిస్తూ.. ఆరు నెలలుగా జాబ్ లేదని, ఇంట్లో ఖాళీగా ఉంటున్నట్లు చెప్పాడు. పనేంలేక జుట్టు, గడ్డం పెంచినట్లు సరదాగా సమాధానమిచ్చాడు. ఆ తర్వాత తాను హీరోగా నటిస్తున్న చందూ మొండేటి తెరకెక్కించనున్న చిత్రం కోసం పెంచినట్లు క్లారిటీ ఇచ్చాడు. ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఔఅ23ని పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది. విక్రమ్ కే.కుమార్ దర్శకత్వంలో చైతూ నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ధూత తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో డిసెంబర్ 1 స్ట్రీమింగ్ కానుందని ఇప్పటికే అప్‌డేట్ వచ్చింది.

# ఆయన సలహాలు వింటా: మెహరీన్



'కృష్ణగాడి వీరప్రేమగాథ' సినిమాలో మెహరీన్‌ను చూసిన అందరూ కాజల్ చెల్లెలా? అనే అనుమానం వ్యక్తం చేశారు. బొద్దుగా, ముద్దుగా ఆ సినిమాలో చాలా అందంగా కనిపించింది మెహరీన్. ఆ తర్వాత ఏమైందో.. బొద్దుగా ఉంటే అవకాశాలు రావని ఎవరైనా చెప్పారేమో తెలియదు కానీ.. ఉన్నట్టుండి తగ్గిపోయి సన్నగా తయారైంది. ఓ దశలో జీరో సైజ్‌కి మారిపో యింది కూడా. నిజానికి బొద్దుగా ఉన్నప్పుడున్న అందం సన్నబడ్డాక కనిపించడం లేదని చాలామంది అభిప్రాయపడ్డారు. ఇక రీసెంట్‌గా విడుదలైన 'స్పార్క్ లైఫ్' సినిమాలో మెహరీన్ అటు బొద్దుగా కాకుండా, ఇటు సన్నగా లేకుండా మధ్యస్థంగా ముద్దుగా కనిపించింది. ఇటీవలే ఆమె దర్శకుడు మారుతిని కలిసింది. మెహరీన్‌ను చూసిన మారుతీ.. 'ఇప్పుడు చాలా బావున్నావు. నా 'మంచిరోజులు వచ్చాయి' సినిమాలో చాలా సన్నగా ఉన్నావు. ఇదే మెయింటెయిన్ చెయ్' అన్నాడట. మారుతీ సలహాని పాటిస్తానని, ఇకనుంచి ఇదే లుక్‌ని మెయింటెయిన్ చేస్తానని అభిమానులకు మాట ఇచ్చేసింది మెహరీన్..





# ఇప్పటివరకు అలాంటి సీన్స్ చేయలేదు: వరలక్ష్మీ శరత్‌కుమార్



'తమిళంలో నేను పోలీస్ క్యారెక్టర్స్ చాలా చేశాను. కానీ తెలుగులో మాత్రం ఇదే మొదటిసారి. నా దృష్టిలో కథే హీరో. ఈ సినిమాలో పాత్రపరంగా చాలా కొత్తగా కనిపించే ప్రయత్నం చేశా' అని చెప్పింది వరలక్ష్మి శరత్‌కుమార్. ఆమె ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ జంటగా నటించిన ఈ చిత్రానికి తేజ మార్ని దర్శకుడు. ఈ నెల 24న విడుదలకానుంది. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్‌కుమార్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను, శ్రీకాంత్ పోలీస్ ఆఫీసర్స్ పాత్రల్లో కనిపిస్తాం. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది? రాజకీయ ఒత్తిళ్లు ఎలా ఉంటాయి? అనే అంశాలు ఆసక్తికరంగా ఉంటాయి. మలయాళ 'నాయట్టు'కి రీమేక్ అయినా తెలుగులో చాలా మార్పులు చేశారు. ఈ సినిమాలో స్మోకింగ్ చేయడం కాస్త ఇబ్బందిగా అనిపించింది. ఇప్పటివరకు ఏ సినిమాలో అలాంటి సీన్స్ చేయలేదు. పాత్రపరంగా కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది. లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో పాటు క్యారెక్టర్ నచ్చితే ఏ జోనర్ కథలోనైనా నటించ డానికి సిద్ధంగా ఉన్నా' అన్నారు.

# అవేవీ నన్ను బాధించలేవు



రణబీర్‌కి లిప్‌స్టిక్ నచ్చదు. నేను వేసుకుంటే కూడా ఊరుకోడు. తీసేయ్‌మని గొడవ చేస్తాడు. ఆ విషయాన్నే ఓ ఇంటర్వ్యూలో చెప్పాను. దానికి పెడార్థాలు తీస్తూ రణబీర్ నన్ను వేధిస్తున్నాడని ఏవేవో రాసేశారు. నిజానికి రణబీర్ చాలామంచి మనిషి. నన్ను చాలా బాగా చూసుకుంటాడు. నాపై రాసినా నేను బాధపడను. అవి నన్ను బాధించలేవుకూడా. కానీ తనపై రాశారు. అప్పుడు మాత్రం బాధ అనిపించింది' అని అలియాభట్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల ఆమె కరణ్‌జోహార్ టాక్‌షో 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో కరీనాకపూర్‌తో కలిసి పాల్గొన్నది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ–'చేతిలో ఫోన్ ఉన్న ప్రతివాడూ ప్రస్తుతం జర్నలిస్టే. రూమర్లు పుట్టిస్తూనే ఉంటారు. నేను సన్నగా మారటానికి, నా చర్మాన్ని తెల్లగా మార్చుకోటానికి కొన్ని సర్జరీలు చేయించుకున్నానంట. ఆమధ్య ఈ వార్త సోషల్‌మీడియాలో బాగా ట్రోల్ అయింది. ఇలాంటివి చదువుతూ రణబీర్, నేనూ ఇంట్లో మంచి టైంపాస్ చేస్తుంటాం. నిజంగా వాళ్లకు థ్యాంక్స్ చెప్పాలి' అంటూ చెప్పుకొచ్చింది అలియాభట్.